## అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య

**కొల్చారం, డిసెంబర్ 28 ప్రభాతవార్త:** అప్పుల బాధ భరించలేక యువకుడు చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దూదేకుల యాదుల్ (28) వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు. ఈ క్రమంలో భారీగా అప్పులు కావడంతో గత కొంత కాలంగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న యాదుల్ అప్పులు ఎలా తీర్చాలో తెలియక రోజూ ఇంట్లో బాధపడుతుండేవాడు. బుధవారం సాయంత్రం ఇంట్లో నుండి వెళ్లిన యాదుల్ ఎంతసేపటికి తిరిగి రాకపోవడంతో చుట్టుప్రక్కల ఎంత వెతికినా ఆచూకీ తెలియలేదు. గురువారం యాదుల్ తండ్రి, అతని తమ్ముడు ఇద్దరూ పోతిరెడ్డిపల్లి గ్రామ శివారులో గల తన వ్యవసాయ భూమి వద్దకు వెళ్లగా పొలంలోని చెట్టుకు బైక్ క్లచ్ వైర్‌తో ఉరి వేసుకొని చనిపోయి ఉన్నాడు. మృతుడి భార్య అస్మత్ బేగం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి ఒక కుమారుడు, ఒక కూతురు ఉన్నారు.




## విద్యారత్న అవార్డు అందుకున్న ఉపాధ్యాయుడు నరేందర్

**జగదేవ్‌పూర్, డిసెంబర్ 28 (ప్రభాతవార్త):**
మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న వెలుగు నరేందర్ అత్యుత్తమ సేవలను గుర్తించిన ఇందిర ఆర్ట్స్ ఫౌండేషన్ వారు గురువారం హైద్రాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో విద్యారత్న అవార్డు అందజేశారు. అదేవిధంగా వెలుగు నరేందర్ కుమార్తె లలితావాణి భరతనాట్య విభాగంలో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలువగా ఆమెకు నంది అవార్డు దక్కింది. ఈ సందర్భంగా ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ అధ్యక్షులు ఇందిర మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో అన్ని రంగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ప్రతి సంవత్సరం అవార్డులు అందజేసి ఘనంగా సన్మానించడం జరుగుతుందని, ఈ అవకాశం తమ అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. సమాజాన్ని, దేశాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్ళాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు నాగేశ్వరం శంకర్, యువజన విభాగం కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు, సినీ నటుడు, నిర్మాత పసునూరి శ్రీనివాసులు, సినీ నటుడు గౌతంరాజ్ పాల్గొన్నారు.



పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న డీసీసీ అధ్యక్షులు నర్సా రెడ్డి

## ఇందిరమ్మ కలలను సాకారం చేసుకుందాం

### డిసిసి అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ కన్నకలలను సిఎం రేవంత్‌రెడ్డి అధ్వర్యంలో సాధించుకుందామని డీసీసీ అధ్యక్షుడు తూంకుంట నర్సా రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం పార్టీ 139 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నంత కాలం దేశం అన్ని రంగాలల్లో అభివృద్ధి చెందిందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ధనిక రాష్ట్రమని చెప్పిన మాజీ సిఎం కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని మండిపడ్డారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పూజల హరి కృష్ణ, ఎం.డి.ఇమామ్(అత్తు), గంప మహేందర్‌రావు, ముద్దం లక్ష్మీ, జీవన్‌రెడ్డి, వంటేరు నరేందర్‌రెడ్డి, నాయిని నర్సింహ్మారెడ్డి, సతీష్‌గౌడ్, దాసరి రాజు, గయాజుద్దీన్, మజార్ మాలిక్, మధు, రాశద్, వహాబ్, అజ్మత్, హర్షద్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న కళ్యాణ ఏర్పాట్లను పరిశీలించిన దేవదాయ కమిషనర్



స్వామివారిని దర్శించుకుంటున్న దేవదాయ కమిషనర్ అనిల్‌కుమార్

**కొమురవెల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** కొమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణ ఏర్పాట్లను దేవదాయ ధర్మాదాయశాఖ కమిషనర్ అనిల్ కుమార్ గురువారం పరిశీలించారు. కళ్యాణవేదిక తోటబావి ప్రాంగణం, గుట్టపైన ఎల్లమ్మ దగ్గర నిర్మిస్తున్న త్రిశూలం డమరుకం నూతనంగా నిర్మిస్తున్న క్యూలైన్లను పరిశీలించారు. కళ్యాణం దగ్గర పడుతుండడంతో అన్ని ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని ఈవో బాలాజీని అదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తాగునీటి సౌకర్యం, చలవ పందిర్లు, టాయిలెట్లు, పార్కింగ్ స్థలాలు ఏర్పాటుచేయాలని, కళ్యాణం తర్వాత మల్లికార్జునస్వామి తలంబ్రాలను భక్తులకు అందేలా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. పోలీసు సిబ్బందికి తగు సూచనలు చేశారు. నిరంతరం విద్యుత్ సరఫరా చేసేవిధంగా చూడాలని అధికారులను అదేశించారు. డమరుకం త్రిశూలం పనులను త్వరగా పూర్తి చేయాలని దేవాలయ పనులపై అలస్యం చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. స్వామివారి కళా ్యణానికి రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్య లో వస్తారని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. బండగుట్లపై నిర్మిస్తున్న 50 గదుల గెస్ట్ హౌస్‌ను పరిశీలించారు. ఐదేళ్లు గడస్తున్నా ఎందుకు పనుల్లో ఆల స్యం వహిస్తున్నారని నాణ్యత లేకుండా నాసిరకం డస్టువాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టను అదేశించారు. అయనవెంట ఈవో బాలాజీ, ఏఈఓ అంజయ్య, ఆలయ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## మానెపల్లిలో ప్రొటోకాల్‌పై రగడ

### -అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే సునీతారెడ్డి



అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి

**వెల్దుర్తి, డిసెంబర్ 28 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆరుగ్యారెంటీల అమలుకోసం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని గురువారం మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం మానెపల్లి గ్రామంలో ప్రారంభించారు. కాగా గంటముందే కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, టీపీసీసీ కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి అక్కడికి చేరుకున్నారు. ఇంతలోనే ప్రజాపాలనకు సంబంధించి సీఎం సందేశాన్ని చదివి వినిపించి, ప్రజాపాలన సభను నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమానికి చేరుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి అధికారులు అత్యుత్సాహంతో కార్యక్రమాన్ని నిర్వహించారని, ప్రొటోకాల్ పాటించకుండానే కార్యక్రమాన్ని ప్రారంభించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులను అవమానపరుస్తున్నారని, పద్ధతి మార్చుకోవాలని ఆమె హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలందరికీ ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేయాలన్నారు. అధికారులు తమ తీర్చు మార్చుకోవాలన్నారు. ఇటీవల నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రారంభించినప్పుడు సైతం ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డికి, అధికారులకు ప్రోటోకాల్ రగడ జరిగింది. కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జయచంద్రా రెడ్డి, తహశీల్దార్ తులసీరాం, జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, ఎంపీటీసీ మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు న్యాయం

**గజ్వేల్, డిసెంబర్ 28 (ప్రభాతవార్త):** కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్ పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకే ప్రజాపాలన నిర్వహించడం జరుగుతుందన్నారు. గురువారం నుండి ప్రజా పాలన కార్యక్రమం ప్రారంభించగా జనవరి 6వ తేదీ వరకు ప్రజలు దరఖాస్తులు చేసుకునేవిధంగా 20 వార్డుల్లో అధికారులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన పది రోజుల్లోనే రెండు గ్యారంటీలను అమలుచేయడం జరిగిందని, మరో నాలుగు గ్యారంటీలను వంద రోజుల్లోపే రేవంత్‌రెడ్డి అమలు చేస్తారన్నారు. ఆరు గ్యారంటీలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 20 వార్డుల్లో ఏర్పాటుచేసిన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలను పరిశీలించినట్లు తెలిపారు. అధికారులు పార్టీలకతీతంగా దరఖాస్తులను తీసుకోవాలన్నారు.

# ప్రజల ముందుకే ప్రజా పాలన తీసుకొస్తున్నాం

### మంత్రి దామోదర్ రాజనర్సింహ

**టేక్మాల్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** ప్రభుత్వమే ప్రజా పాలనగా ప్రజల ముందుకు తెచ్చిందని, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం టేక్మాల్ మండలం చల్లపల్లి గ్రామంలో అభయహస్తం పథకాలను దరఖాస్తు ఫారాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు పరుస్తుందని, వాటిని వినియోగించుకోవాలన్నారు. ఇందిరమ్మ పాలించిన తరహాలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల వద్దకు పాలనను తెచ్చిందని చెప్పారు. టేక్మాల్ మండలాన్ని సంగారెడ్డి జిల్లాలో కలపాలని మండల వాసులు విజ్ఞప్తి చేశారు. టేక్మాల్ మండలం అభివృద్ధిలో వెనుకబడిందని, అభివృది పర్చాలని మంత్రి దామోదర్ కు విన్నవించారు.ఏ మండలాన్ని ఎక్కడ కలపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిస్తుందని, తొందరపడవద్దని అందరికి మేలు జరిగే విధంగా చూస్తామని సానుకూలంగా ఆయన హామి ఇచ్చారు.

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజార్షి షా, ఆర్డీఓ అంబదాస్, ప్రత్యేకాధికారి సాయిబాబా, జడ్పీటీసీ సరోజ, సర్పంచ్ గోపాల్, తహసీల్దార్ క్రిష్ణ, ఎంపిడిఓ, రియాజొద్దీన్, నాయకులు, రమేష్, మాల్లారెడ్డి, కిశోర్, సంగమేశ్వర్, మజర్, మహేష్‌రెడ్డి, నర్సింహారెడ్డి, భూంరెడ్డి, సత్యనారాయణ, బిక్షపతి అనిల్, సాగర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

### ప్రజా సంక్షేమం దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు

**చౌటకూరు, డిసెంబరు 28, ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమం దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోందని, ఇందిరమ్మ పేరుతో ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ, శాస్త్ర సాంకేతిక విద్యా శాఖల మాత్యులు సి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం మండలంలోని శివంపేట గ్రామంలో ప్రజా పాలన గ్రామసభను మంత్రి జిల్లాపరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్‌లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ హయాంలో 9 సంవత్సరాలు ప్రజలు అనేక సమస్యలతో సతమతమయ్యారని విచారం వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇందిరమ్మ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని గుర్తుచేశారు. ప్రజల ధరఖాస్తులను పరిశీలించాకే అర్హులను ఎంపికచేసి పథకాలు అందిస్తామన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజలు ఎప్పుడైనా ధరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. మండలంలోని చక్రియాల్ గ్రామానికి చెందిన వికలాంగురాలు మహంకాళి రేణుక దుకాణం ఏర్పాటుకు ఆర్థికసహాయం అందించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహకు విన్నవించగా ఆర్థిక సహాయం అందచేశారు. మండలంలోని వెంకటకిష్టాపూర్ గ్రామంలోని శ్రీరుక్మిణీ పాండురంగ స్వామి ఆలయాన్ని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు. సమావేశంలో జడ్పీ సిఈఓ ఎల్లయ్య, ఆర్‌డిఓ పాండు, ఎంపిపి పి.చైతన్య విజయభాస్కర్‌రెడ్డి, సరపంచ్ పి రాజిరెడ్డి, ఎంపిటిసి కిరణ్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు దుర్గారెడ్డి, వెండికోలు సర్పంచ్ పల్లవి జయరాంరెడ్డి, నాయకులు దశరథ్, లక్ష్మారెడ్డి, గోవర్ధన్, అందోల్ క్రిష్ణ, దోసిలి మోహన్‌రెడ్డ, ఈశ్వర్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, మల్లికార్జున్‌గౌడ్, యాదయ్య పాల్గొన్నారు.

### ఆరు గ్యారంటీలకు అమలు చేసి తీరుతాం

**అల్లాదుర్గం, డిసెంబరు 28, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేసి ప్రజా పాలన కొనసాగిస్తామని మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. గురువారం రాంపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామసభలో మంత్రి పాల్గొని ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరించి ప్రసంగించారు. ధరఖాస్తులు పరిశీలించి అర్హులకు రాజకీయాలకు అతీతంగా పథకాలు అందచేస్తామన్నారు. కార్యక్రమంలో డిపిఓ సాయి బాబా, జిల్లా వైద్యఅధికారి చంద్రునాయక్, తహసీల్దార్ సతీష్ కుమార్, ఎంపిడిఓ శంకర్, జడ్పీటిసి సౌందర్య, సర్పంచ్ భూలక్ష్మి, మండల కాంగ్రెష్ నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు శేషారెడ్డి, సుభాష్‌రావు దేశ్‌పాండే, విఠల్‌రెడ్డి, జెమినీబాయ్, దశరథ్, రంజితనాయక్, అంజియాదవ్, సదానందం, బలరాం, శ్రీనివాస్, చెన్నప్ప, బాలకిషన్, కురుమ నాగయ్య, కురమ మహేష్, సురేష్, సంగమేశ్వర స్వామి, పి మదుసూదన్ పాల్గొన్నారు.



ఫుట్‌బాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే హరీష్‌రావు

## అద్భుతమైన క్రీడను ప్రదర్శించి జాతీయస్థాయికి ఎదగాలి

### ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
అద్భుతమైన క్రీడను ప్రదర్శించి జాతీయ స్థాయిలో ఎదగాలని.. సిద్దిపేటకు రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తేవాలని ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లాకేంద్రంలోని ఫుట్‌బాల్ స్టేడియంలో గురువారం ఇంటర్ స్కూల్ డిస్ట్రిక్ ఫుట్‌బాల్ చాంపియన్ షిప్ పోటీలను అయన ప్రారంభించి మాట్లాడారు. సిద్దిపేట ఫుట్ బాల్ స్టేడియం అద్భుతంగా చేసుకున్నామన్నారు. విద్య ఎంత ముఖ్యమో..క్రీడలు కూడ అంతే ముఖ్యమన్నారు. క్రీడ స్ఫూర్తితో అడి విజయం సాధించాలన్నారు. విద్యతోపాటు క్రీడలలో పోటీతత్వం అలవరుచుకోవాలన్నారు. అన్ని జాతీయస్థాయి క్రీడలకు వేదికగా సిద్దిపేట మారిందన్నారు. సిద్దిపేట క్రీడాకారులు ఆటల్లో అగ్రగామిగా నిలువాలన్నారు. పాఠశాలల స్థాయికే పరిమితమైన క్రీడాకారులను జాతీయ స్థాయి పోటీలకు పంపేలా సిద్దిపేటలో అన్ని రకాల క్రీడలన ఏర్పాటు చేసుకున్నామన్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చూపించిన వారికి మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. సిద్దిపేట స్పోర్ట్స్‌గా హబ్‌గా మారిందన్నారు. సిద్దిపేట క్రీడా కాంప్లెక్స్‌లో మరో 11 కోట్లతో అభివృద్ధి చేయబోతున్నామన్నారు. క్రికెట్ స్టేడియంకు రూ. 4 కోట్లతో అభివృద్ధి చేయబోతున్నామన్నారు. స్పోర్ట్స్ హాస్టల్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఇటీవల జాతీయ స్థాయిలో ఎంపిక అయిన జమ్మూ కశ్మీర్‌లో ఆడిన అబ్దుల్ సమద్‌ను, రాష్ట్ర స్థాయిలో ఎంపికైన శివగణేష్‌ను అభినందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కలకుంట్ల మల్లికార్జున్, పార్టీ నాయకులు రాజనర్సు, సాయిరాం తదితరులు పాల్గొన్నారు. అనంతరం సిద్దిపేటలో ఫెడరల్ బ్యాంక్‌ను ఎమ్మెల్యే ప్రారంభిచారు. కాగా అనారోగ్యంతో మృతి చెందిన అజయ్ కుటుంబాన్ని అయన పరామర్శించి ఓదార్చారు. సిద్దిపేట జిల్లా పద్మశాలి సమాజం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన అవిష్కరించారు.

## జిల్లాలో ప్రజా పాలనలో అభయహస్తం కింద 21036 దరఖాస్తుల స్వీకరణ

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 28, ప్రభాతవార్త :**
ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లాలోని 95 గ్రామ పంచాయతీలలో నిర్వహించిన కార్యక్రమంలో అభయహస్తం కింద 16032 దరఖాస్తులను ప్రజల నుంచి స్వీకరించారు. అలాగే 5 మున్సిపాలిటీలో 115 వార్డులలో నిర్వహించిన కార్యక్రమంలో 5004 దరఖాస్తులను స్వీకరించారు. గ్రామ పంచాయతీలలో, మున్సిపాలిటీలో మొత్తం 21036 దరఖాస్తులను ప్రజల నుంచి అధికారులు స్వీకరించారు.



చిన్నశంకరంపేటలో కమ్ముకున్న పొగమంచు

## కమ్ముకుంటున్న పొగ మంచుతో జర భద్రం

**చిన్నశంకరంపేట, డిసెంబర్ 28,ప్రభాతవార్త:** మండలం పై చలి పంజా విసురుతోంది. ఉదయం 8 గంటలు దాటుతున్న సూర్యుడు కనిపించని పరిస్థితి నెలకొంది. తెల్లవారు జామున మంచు కురుస్తుండటంతో పనుల నిమిత్తం బయటకు వెళ్లే వారు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. పోగ మంచు పొకపోవడంతో వాహనచోదకులు పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బందుల పడుతున్నారు. పోగ మంచు వల్ల 100 మీటర్ల దూరంలో ఉన్న వాహనాలు కూడ కనిపించని పరిస్థితి. దీంతో వాహనదారులు లైట్లు వేసుకొని ప్రయాణిస్తున్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తలకే దరఖాస్తు పత్రాలు

### బిఆర్ఎస్ నాయకులు

**ఝరాసంగం, డిసెంబరు 28, ప్రభాతవార్త:**
6 గ్యారంటీల కొరకు ధరఖాస్తు చేసుకునే ధరఖాస్తు పత్రాలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే అందచేస్తున్నారని బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. గురువారం ఝరాసంగంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ప్రజా పాలనలో అందచేయాల్సిన ధరఖాస్తు పత్రాలను రాత్రికి రాత్రి కాంగ్రెస్ నాయకులకు అందించారని మండిపడ్డారు. ప్రజా పాలన గ్రామ సభలో ప్రోటో కాల్ పాటించలేదని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు బొగ్గుల జగదీశ్వర్, ఎంపిటిసి సభ్యులు విజయేందర్‌రెడ్డి, ఎంపిపి మాజీ ఉపాధ్యక్షులు సంగమేశ్వర్, నాయకులు ఎజాజ్ బాబ, నాగన్న, సత్యనారాయణ, కేతన్ చౌదరి, అజార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు



ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ రమేష్

## 'ఆరు గ్యారెంటీ'లను సద్వినియోగం చేసుకోవాలి

### -జిల్లా అదనపు కలెక్టర్ రమేష్

**కొల్చారం, డిసెంబర్ 28 ప్రభాతవార్త:** రేషన్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ అన్నారు. గురువారం మండల పరిధిలోని అంసానిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన సభను సందర్శించి తనిఖీ చేశారు. ప్రజాపాలన సభ నిర్వహణ పట్ల అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రమేష్ మాట్లాడుతూ అంసానిపల్లి గ్రామంలో 5 కౌంటర్లు ఏర్పాటు చేసి లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. 6వ తేదీ వరకు కూడా గ్రామంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి పంచాయితీ కార్యదర్శి ద్వారా దరఖాస్తులు స్వీకరణ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గణేష్‌రెడ్డి, ఎంపీవో నర్సింలు, ఏపీవో మహిపాల్‌రెడ్డి, ఏపీఎం దైవసుశీల, గ్రామ కార్యదర్శి శ్రీదేవి, ఐకేపీ సిబ్బంది వెంకటేశం, ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి రోడ్డు వెడల్పు తగ్గించకపోతే చావే శరణ్యం

### రోడ్డెక్కిన మిట్టపల్లి బాధితులు



నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజలు

**సిద్దిపేట అర్బన్, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** అర్బన్ మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామం మీదుగా నిర్మాణం చేస్తున్న ఫోర్‌లైన్ రోడ్డు నిర్మాణ పనులు, రైల్వేలైన్ కోసం నిర్మిస్తున్న బ్రిడ్జి పొడవును తగ్గించి పాత లెక్కల ప్రకారమే చేపట్టాలని డిమాండ్ చేస్తూ గురువారం గ్రామంలో బాధితులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఉదయం 9 గంటలకు రోడుపై నిరసన తెలపడంతో విద్యార్థులు పాఠశాలలకు, కళాశాలకు, అధికారులు కార్యాలయాలకు వెళ్లే సమయం కావడంతో రోడ్డుకు ఇరువైపులా భారీగా ట్రాఫిక్ స్తంభించింది. విషయం తెలుసుకున్న త్రీ టౌన్ సీఐ భాను ప్రకాష్ అందోళన కారుల వద్దకు చేరుకొని అధికారులతో మాట్లాడి నిరసన విరమింపజేశారు. ఈ సందర్భంగా బాధితులు శ్రీనివాస్, పద్మ, సంతోష్, లింగం తదితరులు మాట్లాడుతూ అవసరమైన మేరకే బ్రిడ్జిని నిర్మించి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పాత మార్కు నుంచి 25 ఫీట్లు పెంచి మళ్లీ మార్కు చేయడంతో తాము నిర్మాణం చేసుకున్న ఇళ్లతోపాటు ఖాళీ స్థలాన్ని పూర్తిస్థాయిలో నష్టపోతున్నామన్నారు. న్యాయం జరగకుంటే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు చింతల శ్రీనివాస్, కనకమల్లయ్య, సంతోష్, రాములు, జెపియాదవ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకుల పాఠశాలను సందర్శించిన అధికారులు

**జహీరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** మండలంలోని అల్గోల్ గ్రామశివారులోని మైనార్టీ గురుకులపాఠశాలను గురువారం కేంద్రప్రభుత్వ మైనార్టీ మంత్రిత్వశాఖ కార్యదర్శి ఆర్కే శ్రీనివాస్ సందర్శించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి విద్యార్థులను పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టిఎంఆర్ఈఐఎస్ అకాడమిక్ హెడ్ లతీఫ్ అతియర్, డిఎండబ్లుఓ దేవుజ, ఆర్ఎల్‌సి డాక్టర్ డి నర్సింహ, ప్రిన్సిపాల్ జె రాములు, కేఎస్ జమీల్, కో-ఆర్డినేటర్‌లు డి నాగార్జున, ఇబ్రహిం, వార్డెన్ సమీయుద్దీన్, జూనియర్ అసిస్టెంట్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.



అల్గోల్ మైనార్టీ గురుకుల పాఠశాలను సందర్శించిన అధికారులు

# అరు గ్యారంటీలు పేదలకు ఎంతో మేలు చేస్తాయి

### డీసీసీ ప్రధాన కార్యదర్శి నాగరాజుయాదవ్

**చిన్నకోడూరు/బెజ్జంకి/కొమురవెల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీ 139వ అవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను అవిష్కరించి ఆయన మాట్లాడారు. ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలు పేదలకు ఎంతో మేలుచేస్తాయన్నారు. ప్రతి గ్రామంలో ప్రజా పాలనా కార్యక్రమంలో భాగంగా అభయ హస్తం కింద దరఖాస్తులను స్వీరించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అల్లీపూర్‌లో నిర్వహించిన ప్రజా పాలనా కార్యక్రమాన్ని సందర్శించారు. కార్యక్రమంలో నాయకులు ఉడుత జయంత్, మీసం రాజు, గణేష్, జగన్, ప్రశాంత్, రాజు, శ్రీను, ప్రవీణ్, పోచయ్య, ఎల్లయ్య, బాలరాజు, కనకయ్య పాల్గొన్నారు.

**కొమురవెల్లిలో...**
మండల కేంద్రంలోని కొమురవెల్లి గ్రామశాఖ అధ్యక్షులు పోతుగంటి రవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 139 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను అవిష్కరించారు.

అనంతరం మహాత్మాగాంధీకి పూల మాలలు వేసి కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకు న్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అరు గ్యారెంటీ లపై గ్రామ పంచాయతీలో ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మహాదేవుని శ్రీనివాస్, లింగపల్లి శ్రీనివాస్, లింగంపల్లి కనకరాజు, చెరుకు రమణారెడ్డి, సానాది భాస్కర్, సార్ల లింగం, జనగామ శ్రీకాంత్, చింతల రమేష్, పంజాల మురళి, గొల్లపల్లి శ్రీనివాస్, మేడికుంట శ్రీనివాస్, రాములుచారి, శ్రీనివాస్, ఐలేనిగౌడ్, కుమారస్వామి, పర్శరాములు, నవీన్, సురేష్, వంశీకృష్ణ, మహేష్, తిరుపతి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



చిన్నకోడూరులో పార్టీజెండాను అవిష్కరిస్తున్న దృశ్యం



బెజ్జంకిలో జెండాను అవిష్కరిస్తున్న నాయకులు

**బెజ్జంకిలో...**
కాంగ్రెస్‌పార్టీ 139వ అవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ అవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను అవిష్కరించి మిఠాయిలు పంచుకున్నారు. కార్యక్రమంలో నాయకులు ఒగ్గు దామోదర్, చెప్యాల శ్రీనివాసగౌడ్, అక్కరవేణి పోచయ్య, నాగరాజు, ప్రవీణ్, రమేష్, నర్సయ్య, ప్రభాకర్, శ్రీనివాస్, అనిల్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆరు గ్యారెంటీలను అందజేస్తాం
### -మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు

**మెదక్ రూరల్, డిసెంబర్ 28 ప్రభాతవార్త:** అర్హులైన ప్రతిఒక్కరికీ ఆరు గ్యారెంటీల పథకాలను అందజేస్తామని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ అన్నారు. గురువారం ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా మెదక్ పట్టంనలోని 1, 2, 3, 4వ వార్డుల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పంపిన సందేశాన్ని ప్రజలకు సంబంధిత అధికారులు చదివి వినిపించారు. ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుండు ఆరు గ్యారెంటీ పథకాలను అమలు జరుగుతున్నాయన్నారు. ఈ ఆరు గ్యారెంటీలలో మహాలక్ష్మీ, రైతు భరోసా, గృహజ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇళ్లు తదితర పథకాలన్నింటినీ ఆయా గ్రామాల్లో, పట్టణాల్లో, ఆయా కుటుంబాల్లో అర్హులైన వారికి అందిస్తామన్నారు. ఈ కార్యక్రమం జనవరి 6వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, కమీషనర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి


రుద్రారంకు దరఖాస్తులను అందిస్తున్న మండల అధికారులు

**చిన్నశంకరంపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి విజయశేఖర్‌రెడ్డి సూచించారు. గురువారం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని రుద్రారం, కామారం, కామారం తండా, చందంపేట గ్రామాలలో సమావేశాలను నిర్వహించి ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి ప్రజల వద్ద నుండి ధరఖాస్తులను స్వీకరించారు. నాలుగు గ్రామాలలో మొత్తం 610 దరఖాసులను స్వీకరించినట్లు ఆయన వివరించారు. దరఖాసుకు ఫోటో, ఆధార్, రేషన్‌కార్డు జిరాక్స్‌లను అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్, మండల వ్యవసాయాధికారి లక్ష్మీ ప్రవీణ్, ఎంపీవో గిరిధర్‌రెడ్డి, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, ఎంపిటీసీలు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ


గ్రామ సభలో పాల్గొన్న అధికారులు, ప్రజలు తదితరులు

**నర్సాపూర్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** ప్రజాపాలనలో భాగంగా మొదటిరోజు నర్సాపూర్ మండల పరిధిలోని ఆద్మాపూర్, అచ్చంపేట, ఆవంచ, అహ్మద్‌నగర్ గ్రామాల్లో ఆరు గ్యారంటీల పథకాలపై గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించారు. అదేవిదంగా నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 1వార్డులో హన్మంతాపూర్‌లో, జగన్నాథ రావు కాలనీలోని రోషిణి పాఠశాలలో ఉదయం పూట గ్రామ సభలు నిర్వహించగా మధ్యాహ్నం 2వ వార్డు ఎన్జీవోస్ కాలనీలోని కమ్యూనిటి హాల్‌లో ప్రజాపాలన సభలు నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. గ్రామ సభల్లో ఎంపిడిఓ మార్టిన్‌లూథర్, తహశీల్దార్ కమలాద్రి రెండు టీములుగా ఏర్పాటుచేసి సభలను నిర్వహించడం జరిగింది.. ఈమేరకు కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, మున్సిపల్ కమీషనర్ వెంకట్ గోపాల్, ఎంపిడిఓ మార్టిన్ లూథర్, బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్‌గౌడ్ స్వామి, ఆర్ఐ ఫైజల్, మున్సిఫల్ మేనేజర్ మధుసూధన్. వైద్య సిబ్బంది, గ్రామస్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమాన్ని సందర్శించిన ఎమ్మెల్యే


దరకాస్తును స్వీకరిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి తదితరులు

**నర్సాపూర్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** మండలపరిధిలోని ఆద్మాపూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలనకు గురువారం ఎమ్మెల్యే సుపీతారెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా అర్హులైన ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, ఎంపిడిఓ మార్టిన్ లూథర్, ఎంపిఓ వైద్య శ్రీనివాస్, జడ్పి కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మండల పార్టీ అధ్యక్షులు బోగ చంద్ర శేఖర్, సర్పంచ్ జితేందర్‌రెడ్డి, నాయకులు సత్యంగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దరఖాస్తులను అమలు చేస్తాం
### -ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నాగల్‌గిద్ద, డిసెంబరు 28, ప్రభాతవార్త:** ప్రజా పాలనలో వచ్చిన ధరఖాస్తులను పరిశీలించి పథకాలను వంద శాతం అమలు చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన నాగల్‌గిద్దలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన గ్రామ సభలో పాల్గొని ప్రజల నుంచి ధరఖాస్తులను ఎమ్మెల్యే స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జనవరి 6 తేదీ వరకు ప్రజలు తమ ధరఖాస్తులను అధికారులకు అందచేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ కవలాస్ రాజశేఖర్, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## భక్తితోనే శాంతి మార్గం

**చిన్నశంకరంపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** భక్తితోనే శాంతి మార్గం ఏర్పడుతుందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. గురువారం చిన్నశంకరంపేట పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహించిన స్వామి వారి పడి పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప శరణుగోషతో దేవాలయ ప్రాంగణం మారుమ్రోగింది. అనంతరం అన్నధాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పట్టణ సర్పంచి రాజిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ గంగా నరేందర్, మాజీ సర్పంచి రంగారావు, జీవన్, సత్యనారాయణ, సురేందర్, కోదూరి రమేష్ గౌడ్, చేగుంట, నార్సింగ్, రామాయంపేట మండలాల నుండి అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున మహ పడిపూజలో పాల్గొన్నారు.

# పేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ : ఎమ్మెల్యే


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, డిసెంబర్ 28 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టరు పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. గురువారం ప్రజా పాలనలో భాగంగా మొదటిరోజు నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని ఒకటవ వార్డు చాంద్‌ఖాన్‌పల్లిలో, నారాయణఖేడ్ మండల పరిధిలోని సంజీవన్‌రావుపేట , పంచగామ, మండల కేంద్రమైన నిజాంపేట, మండల కేంద్రమైన కల్హేర్‌లో ఆరు గ్యారంటీలపై అవగాహన కల్పిస్తూ ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశంతో మంచి కార్యచరణతోనే ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే బీద బడుగు వర్గాల పార్టీ అని ఎమ్మెల్యే అన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఇప్పటికి రెండు పథకాలు అమలవుతున్నాయని , ప్రజా పాలనలో కొత్త రేషన్‌కార్డుల కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఆరు గ్యారంటీల కోసం న గ్రామల్లో ఏర్పాటు చేసిన గ్రామసభల్లో దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ చాందీబాయి, ఆర్డీఓ వెంకటేష్, డీఎస్పీ వెంకట్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ రుబినా నజీబ్, వైస్ ఛైర్మన్ పరశురాం, మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి, కౌన్సిలర్లు రాజేష్, దారం శంకర్‌సేట్, వివేకానంద, నిజాంపేట సర్పంచ్ జగదీశ్వర్‌చారీ, ఎంపీపీ సాయిరెడ్డి, రమేష్‌చౌహాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాహేర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## హాజరు శాతం తప్పనిసరి

**చిన్నశంకరంపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** విద్యార్థులను కళాశాలకు క్రమం తప్పకుండా పంపించేలా తల్లితండ్రులు చోరవ తిసుకోవాలని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ నాగేందర్ సూచించారు. గురువారం చిన్నశంకరంపేటలోని కళాశాలలో పెరెంట్స్ మీటింగ్ నిర్వహించి మాట్లాడారు. విద్యార్థులకు 75 శాతం హాజరు ఉంటేనే ఉపకార వేతనాలు, వార్షిక పరీక్షలకు హాల్ టికెట్‌లు అందుతాయన్నారు. కళాశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, వెనుకబడిన విద్యార్థులకు జనవరి 2వ తేది నుండి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. కళాశాల అద్యాపక బృందం చోరవ తిసుకొని శుద్దిజలం అందించడానికి లక్షా 50వేలు వెచ్చించి త్రాగు నీటిని అందిస్తున్నామని అన్నారు. ఫిబ్రవరి 28-2024 నుండి వార్షిక పరీక్షలు ప్రారంభం అవుతున్నందున ఇక నుంచైన కళాశాలకు హాజరుకావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రారంభం

**కొమురవెల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాసులాబాద్ గ్రామంలో గురువారం సర్పంచ్ పచ్చిమడ్ల స్వామిగౌడ్ చేతుల మీదుగా ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. సర్పంచ్ తన స్వంత డబ్బులతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టి ఎస్సీలకు అందించారు. కార్యక్రమంలో ఎస్సీ సంఘం అధ్యక్షులు వెంకటేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు భూపతి, వార్డు సభ్యులు వరలక్ష్మీ, శ్రీనివాస్, ఎస్సీ కుల పెద్దలు యాదయ్య, సుదర్శన్, మల్లయ్య, ఎల్లయ్య, సాయిలు, నరసయ్య, పోషయ్య, సత్తయ్య, రాజు, బిక్షపతి, నాగరాజు, స్వామి, నవీన్, రమేష్, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పోరెడ్డిపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం


బస్సును ప్రారంభిస్తున్న దృశ్యం

**కోహెడ, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** ఎన్నో ఏళ్ళ కల మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అదేశాలతో గురువారం నెరవేరింది. రాష్ట్ర రవాణా, బీసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అదేశాల మేరకు మండల పరిధిలోని పోరెడ్డిపల్లి గ్రామానికి బస్సు సౌకర్యాన్ని ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోరెడ్డిపల్లి గ్రామస్తులు మంద ధర్మయ్య మంత్రి పొన్నంతో మాట్లాడి గ్రామానికి బస్సు మంజూరు చేయించారు. గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద ధర్మయ్య మాట్లాడుతూ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. బస్సు సౌకర్యాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ఆర్టీసి అధికారులు వెంకటేశ్వర్లు, మహేందర్, మంజులారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**కొమురవెల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో జంపాల సుజాత ఇటీవల మరణించడంతో విషయం తెలుసుకున్న జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అదేశాల మేరకు మహదేవుని శ్రీనివాస్ గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ముగ్గురు అనాధ పిల్లలను ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా అదుకుంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు పోతుగంటి రవి, కొమురవెల్లి ఎంపిటిసి లింగంపల్లి కవిత కనకరాజు, నాయకులు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం పట్టివేత


అక్రమంగా పిడిఎస్ బియ్యంను తరలిస్తున్న వ్యక్తులను పట్టుకున్న అధికారులు

**మనూర్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం (పిడిఎస్ బియ్యం)ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఎఎస్ఐ భోజనాయక్, రెవిన్యూ ఆర్ఐ తాజుద్దీన్ కథనం ప్రకారం... మనూర్ పెట్రోల్ బంక్ వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తున్న తరుణంలో అటుగా వచ్చిన వాహనం (టిఎస్ 15ఈఎస్ 129)లో రేషన్ బియ్యం లోడింగ్ చేస్తున్నట్లు తెలుసుకుని సంఘటన స్థలానికి చేరుకుని అక్రమంగా తరలించేందుకు సిద్దంగా ఉన్న బియ్యం, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు.

## ముగ్ధమనోహరం శ్రీయ కూచిపూడి రంగప్రవేశం

**రవీంద్రభారతి, డిసెంబరు 28 ప్రభాతవార్త :**
అభినయ కూచిపూడికళాక్షేత్రం ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధానమందిరంలో ప్రఖ్యాత నాట్యగురువు పావని శ్రీలత ప్రసాద్ శిష్యురాలు శ్రీయ పన్నాల కూచి పూడి రంగప్రవేశం ఆదిలోనే అదరగొట్టి విచ్చేసిన అశేష ప్రేక్షకుల ప్రశంసలు, మన్ననలు అందుకుంది. శ్రీయ తన కూచిపూడి రంగప్రవేశాన్ని ముందుగా బేదరా గం, ఆదితాళంలో గణేశస్తుతి-తాండవ గణపతిం భవయేతో ప్రారంభించి తదుపరి మోహనరాగంఆదితాళంలో కృష్ణజననం శబ్దం, గాయత్రీ దేవి ప్రవేశ ధరువు, వసంతరాగం ఆదితాళంలో అన్నమాచార్య కీర్తన-కలసాపురము కదా, కీరవాణిరాగం ఆదితాళంలో బాలసరస మురళి, తోడిరాగం ఆదితాళంలో మాయలాడి-జావళి, చివరిగా సూరతిరాగం ఆదితాళంలో శృతి తిల్లానా అంశాలను శృతి లయబద్ధం, హావభావ, ముఖకవళికల అద్భుత ప్రదర్శనను ముగ్ధమనోహరంగా శ్రీలత ప్రసాద్ నట్టువాగం, కొరియోగ్రఫీ, కె.చంద్రరావు గాత్రం, చంద్రకాంత్ మృదంగం, శ్రీసాయి వయోలిన్, మురళీ వేణువు, జయకుమార్ ఆచార్య తబలపై అద్భుత వాయిద్య సహకారం అందించగా మరింత రక్తికట్టించి ఆహుతులను మంత్రముగ్ధులను చేసింది.


చిత్తారమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతారెడ్డి తదితరులు

## చిత్తారమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

**నర్సాపూర్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో చిత్తారమ్మ జాతర ను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. గురువారం ఎమ్మెల్యే సునీతారెడ్డి చితల్తారమ్మ జాతరలో పాల్గొని చిత్తారమ్మ దేవతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారికి వస్త్రాలను అందించారు. ఈ మేరకు ఈ చిత్తారమ్మ జాతరలో బిఆర్‌ఎస్ నాయకులు వంజరి శ్రీనివాస్ అధ్వర్యంలో అగ్గిగుండాలు, బోనాలు వంటి కార్యక్రమలతో పాటు ఒగ్గుకథలు, వంటి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ జాతరకు విచ్చన ఎమ్మెల్యే సునీతారెడ్డిని వంజరి శ్రీనివాస్‌తో పాటు గ్రామస్తులు శాలూవాతో ఘనంగా సన్మానించారు. ఈ జాతరల కార్యక్రమంలో జడ్పి కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మండల పార్టీ అధ్యక్షులు బోగ చంద్ర శేఖర్, సర్పంచ్ జితేందర్‌రెడ్డి, నాయకులు సత్యంగౌడ్, గ్రామ నాయకులు వంజరి శ్రీనివాస్, మహిపాల్‌రెడ్డి, నర్సింగ్‌నాయక్, కొండల్ , ఒగ్గు పూజారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి


దరకాస్తును తీసుకుంటున్న ఆంజనేయులుగౌడ్, ఆవుల రాజిరెడ్డి

**నర్సాపూర్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీపథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డి లు అన్నారు. గురువారం నర్సాపూర్ మండల పరిధిలోని ఆవంచ గ్రామంలో నిర్వమించిన ప్రజా పాలన గ్రామ సభలను వారు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సంక్షేమ కోసం ప్రవేశ పెట్టిన ఆరుగ్యారంటీల ప్రజా పాలన కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలన్నారు. ఈగ్రామ సభల్లో ఆర్హులైన నిపేదలకు ఈ పథకాలు అందించే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు సుహాసినిరెడ్డి, రాష్ట్ర నాయకులు రవిందర్‌రెడ్డి, ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్, ఎంపిటిసీ శ్రీనివాస్ గుప్త, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్, మహిళా అధ్యక్షురాలు వినోద, శ్రీశైలంయాదవ్, రాధాకృష్ణాగౌడ్, మల్లేష్‌యాదవ్, ఉదయ్‌కుమార్, రశీద్, రెడ్డిపల్లి అశోక్‌గౌడ్, నర్సింహ్మారెడ్డి, దేవిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం
### -ఎమ్మెల్యే మాణిక్‌రావు


అంబేద్కర్ జీవిత చరిత్ర నాటకాన్ని ప్రదర్శిస్తున్న కళాకారులు

**జహీరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు పేర్కొన్నారు. గురువారం పట్టణంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి సహకారం సంస్థ ఆధ్వర్యంలో బుధవారం రాత్రికి అంబేద్కర్ జీవిత చరిత్ర సంఘం చరణం గచ్చామి అనే నాటకాన్ని కళాకారులు ప్రదర్శించారు. కళాకారులు ప్రదర్శించిన నాటకం సభికులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ సూపరిండెంట్ శంకర్, స్థానిక దళిత సంఘాల నాయకులు రామ్ చందర్ భీంవంశీ, ముకుంద, డి శ్రీనివాస్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చింతల్‌ఘట్‌లో దరఖాస్తులు స్వీకరించిన అదనపు కలెక్టర్

**జహీరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని కోహీర్ మండలంలోని చింతల్ ఘట్ గ్రామంలో గురువారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలో ప్రజలు అందచేసిన ధరఖాస్తులను జిల్లా అధనపు కలెక్టర్ చంద్రశేఖర్ స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ జవవరి 6వ తారీఖు వరకు ప్రజలు తమ ధరఖాస్తులను అంద చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ, తహసీల్దార్, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.


దరఖాస్తులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్


కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మెదక్ రూరల్, డిసెంబర్ 28 ప్రభాతవార్త:** పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భవించి 138 ఏళ్లు పూర్తయిన సందర్భంగా మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో గురువారం కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రోహిత్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ద్రేశ వ్యాప్తంగా బలమైన క్యాడర్‌ఉన్న పార్టీగా కాంగ్రెస్ నిలబడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, బ్లాక్ అధ్యక్షులు హాఫీజ్, మాచవరం సర్పంచి సంధ్య శ్రీనివాస్‌చౌదరి, మెదక్ మండల అధ్యక్షులు శంకర్, పట్టణ కౌన్సిలర్లు లింగం, శేఖర్, మాజీ కౌన్సిలర్లు రవి, పోచేందర్, జ్యోతి కృష్ణ, రితీష్, గూడూరి అవరింద్, శ్రీనివాస్‌రెడ్డి, సాధిక్, మైసన్, మన్సూర్, లల్లూ పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో దరఖాస్తుల స్వీకరణ


దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎంపిడిఓ

**మనూర్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** మండలంలోని ఎన్‌జి హుక్రానా, అతిమ్యాల, బాదల్‌గావ్, దోసపల్లి గ్రామాల్లో గురువారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలో అధికారులు ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ శార్జీలుద్దీన్, తహసీల్దార్ మల్లేష్ కుమార్‌లు మాట్లాడుతూ జనవరి 6వ తారీఖు వరకు ప్రజలు తమ ధరఖాస్తులను పంచాయితీ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులకు అందించి రశీదులు పొందాలన్నారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్యారంటీ పథకాల అమలుకే దరఖాస్తులు : ఎంపిపి


ప్రజా పాలన గ్రామ సభలో ధరఖస్తులు స్వీకరిస్తున్న ఎంపిపి

**జహీరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** 6 గ్యారంటీ పథకాల అమలుకే ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఎంపిపి అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని చిరాగ్‌పల్లి, కొత్తూర్(బి) గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభల్లో ఎంపిపి పాల్గొని ధరఖాస్తులు స్వీకరించి ప్రసంగించారు. జనవరి 6వ తేది వరకు ప్రజలు తమ ధరఖాస్తులను అందచేసే అవకాశం ఉందని గుర్తు చేశారు. సమావేశంలో తహసీల్దార్ ఎస్ రవీందర్, ఎంపిడిఓ పి సుమతి, మండల ప్రత్యేక అధికారి వసంతకుమారి, పట్టణ సిఐ రాజు, సర్పంచ్ నరసింహారెడ్డి, ఎంపిఓ మహేష్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో పాల్గొన్న ఎమ్మెల్యే


ప్రజా పాలన సభలో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** పట్టణంలోని మాణిక్ ప్రభు వార్డులో గురువారం నిర్వహించిన ప్రజా పాలన సదస్సులో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం అధికారులను ప్రజల చెంతకు పంపి ధరఖాస్తులు తీసుకోవడం హర్షణీయమన్నారు.

**బ్యానర్‌లో కానరాని ఎమ్మెల్యే ఫొటో...**

ప్రజా పాలన గ్రామ సదస్సులో ఏర్పాటు చేసిన బ్యానర్‌లో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ఫోటో లేకపోవడం బిఆర్‌ఎస్ నాయకులు అభ్యంతర వ్యక్తం చేశారు. బ్యానర్‌లో ఎమ్మెల్యే ఫోటో లేకపోవడం ప్రోటో కాల్ ఉల్లంఘన అని దుయ్యబట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సుభాష్‌రావు దేశ్‌పాండే మాట్లాడుతూ బ్యానర్‌ను తాము ఏర్పాటు చేయలేదని, ప్రభుత్వం పంపించిన బ్యానర్‌ను యదావిధిగా సభలో అంటించామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుభాష్‌రావు దేశ్‌పాండే, డిఈ దీప్తిచంద్, మాఈజ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, అల్లాడి నర్సింలు, మాజీ కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**నర్సాపూర్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ 138 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ జెండాను వారు ఎగుర వేశారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు మేలు చేయడం కోసం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిందన్నారు. తెలంగాణాలోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తు ఆరు గ్యారంటీ పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. ఈ ఆరు గ్యారంటీపథకాలు ప్రజలకు సక్రమంగా అందించే విదంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు సుహాసినిరెడ్డి, రాష్ట్ర నాయకులు రవిందర్‌రెడ్డి, ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్, ఎంపిటిసీ శ్రీనివాస్‌గుప్త, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్, మహిళా అధ్యక్షురాలు వినోద, శ్రీశైలంయాదవ్, రాధాకృష్ణాగౌడ్, మల్లేష్‌యాదవ్, ఉదయ్‌కుమార్, రశీద్, రెడ్డిపల్లి అశోక్‌గౌడ్, నర్సింహ్మారెడ్డి, దేవిసింగ్ తదితరులు పాల్గొన్నారు.


కాంగ్రెస్ పార్టీ జెండాను వారు ఎగుర వేస్తున్న నాయకులు తదితరులు



పాండురంగస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మంత్రి

## పాండురంగస్వామి ఆలయంలో మంత్రి దామోదర్ పూజలు

**జోగిపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రజాపాలన గ్రామసభలలో పాల్గొన్న సందర్భంగా చౌటకూరు మండలం వెంకటకిష్టాపూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్నారు. అంతకుముందు గ్రామంలో ఉన్న ప్రముఖ పురాతన దేవాలయమైన పాండురగస్వామి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయనను ఆశీర్వదించటంతోపాటు శాలువాతో సన్మానించారు.

## ప్రజా పాలననను సద్వినియోగం చేసుకోవాలి : ఎంపిపి



అలిరాజపేటలో దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎంపిపి, అధికారులు

**జగదేవ్‌పూర్, డిసెంబర్ 28 (ప్రభాతవార్త):** ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి బాలేషంగౌడ్ అన్నారు. గురువారం అలిరాజపేట గ్రామంలో సర్పంచ్ మొగిలి లక్ష్మి చంద్రశేఖర్‌రెడ్డి, గ్రామ నాయకులతో కలిసి ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభయ హస్తం ఆరు గ్యారంటీల పథకాలకు సంబంధించి అందరు ప్రజలు దరఖాస్తులను చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్‌వర్మ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జనార్ధన్‌రెడ్డి, పిఆర్ ఏఈ దేవయ్య, ఏపిఎం ఆనంద్‌కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలను సద్వినియోగం చేసుకోవాలి



గజ్వేల్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

**గజ్వేల్, డిసెంబర్ 28 (ప్రభాతవార్త):** ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, కమిషనర్ విద్యాధర్‌లు పేర్కొన్నారు. గురువారం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారంటీల కోసం దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుంది. అందులో భాగంగా మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్ళకు ఆర్థిక సహాయం, చేయూత, అమరవీరుల కుటుంబాలకు మరియు ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు 250 గజాల స్థలం అర్హులైన వారికి ఇవ్వడం కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రజా పాలనలో భాగంగా జనవరి 6వ తేదీ వరకు 20 వార్డుల్లో అధికారులను ఏర్పాటు చేయడం జరిగిందని, వారికి దరఖాస్తులు అందించి రశీదు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ బాలకృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ జకియొద్దీన్, సుధాకర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ఎన్‌సి.సంతోష్, అంగన్‌వాడీ టీచర్ శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా ప్రజాప్రతినిధులు పనిచేయాలి



ప్రజా పాలన కేంద్రాన్ని పరిశీలిస్తున్న నాయిని యాదగిరి

**గజ్వేల్, డిసెంబర్ 28 (ప్రభాతవార్త):** ప్రజాప్రతినిధులు పార్టీలకతీతంగా పనిచేసి ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి నాయిని యాదగిరి పేర్కొన్నారు. గురువారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగంచేసుకోవాలన్నారు. గురువారం నుండి జనవరి 6వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ప్రతిఒక్కరూ ఆరుగ్యారంటీ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన పథకాలను సద్వినియోగం చేసుకునేందుకు లబ్ధిదారులు కేంద్రాల వద్దకు భారీగా వస్తున్నారన్నారు. పట్టణంలో జరుగుతున్న ప్రజా పాలన కార్యక్రమ దరఖాస్తుల స్వీకరణను పరిశీలించినట్లు తెలిపారు. అధికారులు పార్టీలకతీతంగా దరఖాస్తులు తీసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. సిఎం రేవంత్‌రెడ్డి మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం వంద రోజుల్లోపే ఆరు గ్యారంటీలను ప్రజలకు అందించడం ఖాయమన్నారు.

## అయ్యప్ప స్వామి పడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

**బెజ్జంకి, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** మండల పరిధిలోని దాచారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగోని రాజు నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భగంగ అయ్యప్ప స్వాములు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి అయ్యప్పస్వామి ప్రసాదాన్ని అందించారు. కార్యక్రమంలో నాయకులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి, ఒగ్గు దామోదర్, పులి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**వర్గల్, డిసెంబర్ 28 (ప్రభాతవార్త):** ప్రజాపాలన కార్యక్రమాన్ని గురువారం గౌరారం, సింగాయిపల్లి, తున్కిఖాల్సా, తున్కిమక్త గ్రామాల్లో ప్రారంభించారు. ఇందిరమ్మ అభయ హస్తంలో భాగంగా ప్రజా పాలన కొనసాగిస్తామని సిఎం రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు ప్రతి గ్రామాల్లో ఆరు గ్యారంటీలను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ దేవకిదేవి, డిపిఎల్‌ఓ వేదవతి, ఆర్డీఓ బన్సిలాల్, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ హరికిరణ్, ఎంపిఓ మౌలానా ఖాసీం, ఎంఈఓ సునీత, గ్రామ సర్పంచ్ వినోద నర్సింహ్మారెడ్డి, ఉపసర్పంచ్ గుర్రాల స్వామి, ఏఎస్ఐ మధుసూదన్‌రెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



గౌరారంలో దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు



సిద్దిపేటలో దరఖాస్తులను అందిస్తున్న కాంగ్రెస్ నేతలు



హుస్నాబాద్‌లో దరఖాస్తులు తీసుకుంటున్న రజిత



కొమురవెల్లిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న దృశ్యం



అక్కన్నపేటలో దరఖాస పరిశీలిస్తున్న నాయకులు

# జిల్లాలో ప్రారంభమైన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ

### పెద్దఎత్తున్న తరలివచ్చి దరఖాస్తులు చేసుకున్న ప్రజలు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని అర్హులైన పేదలకు అభయహస్తం గ్యారెంటీల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడానికి ప్రారంభించిన ప్రజాపాలన కార్యక్రమం జిల్లాలో గురువారం పండుగ వాతావరణంలో ప్రారంభమైంది. జిల్లాలోని 499 గ్రామపంచాయతీలలో 5 మున్సిపాలిటీల్లోని 114 వార్డులలో అధికారులు జనవరి 6 వరకు ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించనున్నారు. ప్రతి నిత్యం ఎంపిడిఓ బృందం రెండు గ్రామాల్లో, తహసీల్దార్ బృందం మరో రెండు గ్రామాల్లో మొత్తం నాలుగు గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అలాగే జిల్లాలోని 5 మున్సిపాలిటీలలోని 114 వార్డులలో ప్రజాపాలన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రజా పాలన దరఖాస్తులను స్వీకరించారు. అభయహస్తం గ్యారెంటీలైన మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతుభరోసా, చేయూత, ఇందిర్మ ఇండ్లు కోసం ప్రజలు పెద్ద యెత్తున్న తరలివచ్చి దరఖాస్తులు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ప్రజాపాలన దరఖాస్తు రశీదును అందిస్తున్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించడానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లు చేశారు.

**హుస్నాబాద్ మండలంలో...**

**హుస్నాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన ద్వారా నిస్సహాయులకు అభయహస్తం అందనుందని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. గురువారం హుస్నాబాద్‌లోని 15వ వార్డులో రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన ఆరుగ్యారంటీలు అర్హులకు అందించేందుకు నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించి అర్హుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. దరఖాస్తు గురువారం ఇవ్వనివారు 6వ తేదీ వరకు మున్సిపల్, తహసీల్దార్ కార్యాలయాల్లో అప్పగించవచ్చన్నారు. అందించే ధరఖాస్తులో తప్పులు లేకుండా చూసుకోవాలన్నారు.

**దరఖాస్తు స్వీకరణ కేంద్ర పరిశీలిలన...**

పట్టణంలోని 20వ వార్డులో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న పరిశీలించారు. కార్య క్రమంలో మున్సిపల్‌కమిషనర్ రాజశేఖర్, వైస్‌చైర్మన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు అయిలేని శంకర్‌రెడ్డి, ఎండి అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

**దరఖాస్తులు స్వీకరించిన ఎంపిపి...**

హుస్నాబాద్ మండలంలోని పోతారం(జె)లో గురువారం ప్రజాపాలన దరఖాస్తులను అభ్యర్థుల నుండి హుస్నాబాద్ ఆర్డీవో బెన్‌షాలోమ్, మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు లకావత్ మానససుభాస్ స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులు ప్రభుత్వ పథ కాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవిందర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

**దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని ప్రారంభించిన కౌన్సిలర్...**

ప్రజాపాలన కార్యక్రమం ద్వార ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకై గురువారం ప్రారంభమైన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని 11వ వార్డులో కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్ ప్రారంభించి ప్రజల దరఖాస్తులను స్వీకరించారు.

**17వ వార్డులో దరఖాస్తుల స్వీకరణ...**

పట్టణంలోని 17వ వార్డులో గురువారం ప్రజాపాలన దరఖాస్తులను వార్డు కౌన్సిరల్ వల్లపు రాజు, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య ఆధ్వర్యంలో స్వీకరించారు. అర్హులు దరఖాస్తులను అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చిత్తారి పద్మ, భూక్య సరోజన, నాయకులు పెరుమండ్ల నర్సాగౌడ్, మైదంశెట్టి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

**కొమురవెల్లి మండలంలో...**

**కొమురవెల్లి/సిద్దిపేట అర్బన్/చిన్నకోడూరు**

మండలంలో గురువారం అధికారులు ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల పరిధిలోని అయా గ్రామాల్లోని గ్రామ పంచాయతీల వద్ద ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి అభయహస్తం కింద దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి, మండల ప్రత్యేక అధికారి, తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, గ్రామ సర్పంచ్, ఎ ంపిఓ తదితరులు పాల్గొన్నారు.

**సిద్దిపేట అర్బన్ మండలంలో**

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగ్యారెంటీలలో భాగంగా ప్రజా పాలన అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని గురువారం మండల పరిధిలోని ఎల్లుపల్లి, కిష్టాసాగర్ గ్రామాలలో నిర్వహిచారు. ప్రజలు పెద్దయెత్తున్న తరలి వచ్చి ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. దరఖాస్తులను స్వీకరించడానికి గ్రామ పంచాయతీల వద్ద ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపిడివో సమ్మిరెడ్డి, వ్యవసాయ అధికారి పరశురాంరెడ్డి, ఎంపివో శ్రీనివాసరావు, సర్పంచ్ జయశ్రీ రమేష్, ఎపిఎం చంద్రం, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మహాలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి వినోద్, త్రీ టౌన్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**చిన్నకోడూరు మండలంలో...**

మండల పరిధిలోని అల్లీపూర్‌లో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి అభయహస్తం కింద దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్, సర్పంచ్ బండిపల్లి రాజా బాయ్, ఎవో జయ ంత్. ఏపీఎం మైపాల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

**అక్కన్నపేట మండలంలో...**

**అక్కన్నపేట, డిసెంబరు 28, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలుచేసేందుకు నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమం గురువారం అక్కన్నపేట మండలంలోని అక్కన్నపేట, గొల్లకుంట, పంతుల్‌తండా, కేశానాయక్ తండాలలో నిర్వహించగా ఈ దరఖాస్తుల ప్రక్రియను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తుందని, హామీలు అందరికి అందాలంటే నిర్వహించే ప్రజాపాలనలో ప్రతీ ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ అక్కన్నపేట మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య, అక్కన్నపేట సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ కుమార స్వామి, నాయకులు పర్శరాములు, చింతల బాల్‌రాజు, రవి, పాంద్రాల దామోదర్, త్రిమూర్తి, గణేష్, రవి నాయక్, సంపత్ తదితరులు ఉన్నారు.



దరఖాస్తు ఫారంను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి

## ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

### -పాల్గొన్న ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి

**వెల్దుర్తి, డిసెంబర్28 ప్రభాతవార్త:** వెల్దుర్తి మండల పరిధిలోని మానెపల్లి, అందుగులపల్లి, హస్తాల్‌పూర్, నెల్లూరు గ్రామాల్లో గురువారం తహశీల్దార్ తులసీరాం, ఎంపీడీవో వెంకటలక్ష్మమ్మల ఆధ్వర్యంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. మానెపల్లి గ్రామంలో నిర్వహించే ప్రజాపాలన సభకు గంట ముందే కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, టీపీసీసీ కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుధాకర్‌రెడ్డిలు చేరుకున్నారు. ఇంతలోనే ప్రజాపాలనకు సంబంధించి సీఎం సందేశాన్ని వినిపించి ప్రజాపాలన సభను నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమానికి చేరుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి అధికారులు అత్యుత్సాహంతో క్యాక్రమాన్ని నిర్వహించారని, ప్రోటోకాల్ పాటించకుండానే కార్యక్రమాన్ని ప్రారంభించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులను అవమానపరుస్తున్నారని, పద్ధతి మార్చుకోవాలని ఆమె హెచ్చరించారు. పార్టీలు ఏవైనా ప్రజల సంక్షేమం కోసం సమిష్టిగా కలిసి పనిచేయాలన్నారు. అప్పుడే అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రతి ఒక్కరికీ చేరుతాయన్నారు. ఈ సందర్భంగా ఆరు గ్యారెంటీల ఫారంను పరిశీలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా ఆరు గ్యాంరెటీలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి, జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



దరఖాస్తులను స్వీకరిస్తున్న కౌన్సిలర్ శోభరఘురాం

## ప్రజా పాలనాలో దరఖాస్తుల స్వీకరణ

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** ప్రజా పాలనాలో భాగంగా గురువారం సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని 42వ వార్డులో కౌన్సిలర్ కాటం శోభరఘురాం కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజా పాలనా కార్యక్రమం జనవరి 6వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని వార్డు ప్రజలు సద్వినియోగం చేసుకోవాల న్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమ్య, వార్డు ఆఫీసర్ భాను, అంగన్‌వాడీ టీచర్ కళ్యాణి, ఎఎన్ఎం లక్ష్మి, అర్‌పిలు కృష్ణవేణి, సుజాత, పాల్గొన్నారు.

## లింగారెడ్డిపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం

**జగదేవ్‌పూర్, డిసెంబర్ 28 (ప్రభాతవార్త):** మండలపరిధిలోని లింగారెడ్డిపల్లి గ్రామంలో గురువారం స్థానిక సర్పంచ్ రాజపేట కనకలక్ష్మి చంద్రం ఆధ్వర్యంలో మెడిసిటీ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో గ్రామంలోని 150 మందికి షుగర్, బిపి పరీక్షలు నిర్వహించడం జరిగిందని, అదేవిధంగా 35 మందికి అత్యవసర శస్త్ర చికిత్స అవసరమున్నందున మెడిసిటీ ఆసుపత్రికి రెఫర్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ కనకలక్ష్మి చంద్రం మాట్లాడుతూ మెడిసిటీ ఆసుపత్రి వైద్య బృందం గ్రామానికి వచ్చి ప్రజలకు కంటి, చెవి, ముక్కు, గొంతు, థైరాయిడ్ వంటి జబ్బులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమున్న వారికి ఉచిత ఆపరేషన్లు చేస్తామనడం అభినందనీయమని అన్నారు. ఈ అవకాశాన్ని గ్రామంలోని పేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఆదిత్య, డాక్టర్ సుమన, అశ్రిత, రాణి, మార్కెటింగ్ మేనేజర్ బాబుగౌడ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

**హుస్నాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త**

దేశంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 138 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా హుస్నాబాద్‌లో అంబేద్కర్ కూడలిలో వేడకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా బడుగు బలహీన వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను వారు గుర్తుచేసుకున్నారు. ఇందులో ప్రధానంగా ఇందిరమ్మ ఇళ్లు, పోడుభూముల పట్టాలు, ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ అమలుచేయడం లాంటి కార్యక్రమాలను చేపట్టిన ఘనత ఒక్క కాంగ్రెస్ పార్టీదేనని పేదలకు సంక్షేమ అందించడంలో ముందు చేయి వేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పాల్గొన్న వక్తలు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, టిపిసిసి అధికార ప్రతినిధి కడం లింగమూర్తి, ఎండి హసన్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ చిత్తారి పద్మరవీందర్, భూక్య సరోజన, పున్న లావణ్యసది, వల్లపురాజు, నాయకులు కర్ణకంటి మంజులరెడ్డి, రజిత, ఎండి హసన్, మైదంశెట్టి వీరన్న, పెరుమండ్ల నర్సాగౌడ్, వెన్న రాజు, బూరుగు కిష్టస్వామి, పోతుగంటి బాలయ్య, పాల్గొన్నారు.

**మల్లంపల్లి గ్రామంలో...**

హుస్నాబాద్ మండలం మల్లంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆవిర్భావదినోత్సవేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జెండాను ఆవిష్కరించి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మేక రమేష్, మాజీ సర్పంచ్ బిక్షపతి, పెద్దతండా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోతు రాంబాబునాయక్, భాస్కర్ నాయక్, సారయ్య, రమేష్, కొమురయ్య, చంద్రయ్య, అజయ్, మల్లరాజు, వెంకన్న, సంపత్, మొండయ్య, యాదగిరి పాల్గొన్నారు.



మర్కుక్‌లో కాంగ్రెస్ జెండా ఆవిష్కరిస్తున్న నేతలు

**మల్లారెడ్డిపల్లిలో...**

**వర్గల్, డిసెంబర్ 28 (ప్రభాతవార్త):**

పేదల సంక్షేమం కాంగ్రెస్ సర్కార్‌తోనే సాధ్యపడుతుందని గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి పేర్కొన్నారు. గురువారం మల్లారెడ్డిపల్లి గ్రామంలో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని యూత్‌కాంగ్రెస్ నేత అనిల్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలలో భాగంగా ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుండగా, పేద, బడుగు, బలహీన వర్గాలలో వెలుగులు నింపడమే సిఎం రేవంత్‌రెడ్డి లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో వర్గల్ ఉపసర్పంచ్ పసుల రమేష్ ముదిరాజ్, నాయకులు యాదగిరి, పిట్ల రాజు, మల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మహబూబ్, అజీజ్, సల్మాన్, కృష్ణ, నందకుమార్, మధుసూదన్‌రెడ్డి, మహేష్, వెంకటేష్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

**మర్కుక్ మండలంలో...**

**మర్కుక్, డిసెంబర్ 28 (ప్రభాతవార్త):**

కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలకేంద్రంతోపాటు ఆయాగ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కనకయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు యాదగిరి, దామరకుంట గ్రామ అధ్యక్షుడు పత్తి నర్సింలుయాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బబ్బూరి మల్లేశంగౌడ్, ప్రధాన కార్యదర్శి నక్క రమేష్ యాదవ్, కార్యదర్శి పత్తి శంకర్ యాదవ్, యూత్ అధ్యక్షుడు శ్యాంప్రసాద్‌గౌడ్, ఉపాధ్యక్షుడు ఆనంద్‌యాదవ్, కార్యదర్శి పరమేష్ చారి, పార్టీ ఉపాధ్యక్షుడు బక్కల ప్రభు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగ ప్రసాద్, లింగ అఖిల్, బాబు, నాయకులు పత్తి ఆంజనేయులుయాదవ్, మంతూరి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



హుస్నాబాద్ పట్టణంలో కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావవేడుకల దృశ్యం



మల్లారెడ్డిపల్లిలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### -మండల ప్రత్యేకాధికారి కౌసల్యాదేవి



మర్కుక్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్న దృశ్యం

**మర్కుక్, డిసెంబర్ 28 (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మర్కుక్ మండల ప్రత్యేకాధికారి కౌసల్యాదేవి అన్నారు. గురువారం మండల పరిధిలోని చేబర్తి, అంగడికిష్టాపూర్, కాశిరెడ్డిపల్లి, కర్కపట్ల గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న ప్రజా సంక్షేమ పథకాల దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు లక్ష్మిరాములుగౌడ్, అశోక్, నర్సింలు, స్వరూప మల్లేశం, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ర్యాకం యాదగిరి, కాశిరెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకటేశం, గోవర్ధన్‌రెడ్డి, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## శిశుమందిర్‌లో ఆర్య వైశ్య సంఘం మధ్యాహ్నభోజనం

**హుస్నాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త :** ఆర్యవైశ్యసంఘం మహిళా విభాగం జిల్లా మహాసభలు ముగిసిన సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలోని శ్రీసరస్వతిశిశుమందిర్ పాఠశాలలో విద్యార్థులకు మహిళావిభాగం ఆధ్వర్యంలో 120మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మహిళాపసంఘం విభాగం అదనపు కార్యదర్శి గౌరిశెట్టి సునీత ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో కమిటీ మాతాజీలతో పాటు 120మంది విద్యార్థులకు మధ్యాహ్నభోజన కార్యక్రామాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో విభాగ్ ఉపాధ్యక్షులు చిట్టి దేవేందర్‌రెడ్డి, పాఠశాల కమిటీ కార్యదర్శి వెల్దండి లక్ష్మిపతి, మాతాజీలు జిల్లా మహిళాఅధ్యక్షురాలు మాడిశెట్టి హేమలత, జిల్లా పిఆర్‌వో బచ్చుల సంధ్యారాణి, పట్టణ అధ్యక్షురాలు నారలన విజయలక్ష్మి, ఉపాధ్యక్షురాలు గందె అన్నపూర్ణ, సభ్యురాలు పచ్చుచ భవాని, రామిని స్రవంతి, వాసవి వనితా కార్యదర్శి గోగుల రాధిక పాల్గొన్నారు.

## బాధితుడికి ఆర్థిక సహాయం

**హుస్నాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త :** సిరిపిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలానికి చెందిన రొడ్డ శ్రీకాంత్ అనే ప్రమాదంలో గాయపడ్డ రోగికి చలించిన సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఎముకలు కీళ్ళ వైద్యనిపుణులు హుస్నాబాద్ ప్రాతానికి చెందిన డాక్టర్ సముద్రాల శ్రీనివాస్ స్పందించి గురువారం అతని కుటుంబానికి ఆర్థికంగా చేయూతనివ్వాలన్న తలంపుతో పదివేల రూపాయలను ఆర్థిక సాయమందించి ఆదుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు శ్రీకాంత్ చాలా రోజుల క్రితం నుండి పరిచయం ఉందని అతను తన గ్రామంలో పేదలకు వైద్యసేవలందించేవాడని అతని సేవలను గుర్తించి శ్రీకాంత్ ఆర్‌ఎంపి వైద్యునిగా సేవలు అందించడాన్ని ఆహ్వానిస్తూ ప్రజలకు న్యాయం చేయలనే ధృఢకాంక్షతో అతనిని ఆదుకునేందుకు ముందుకు రావడం జరిగిందని ఈ నేపథ్యంలో తన తండ్రిగారైన సుద్రాల భూమయ్య పేరిట నెలకొల్పిన చారిటబుల్‌ట్రస్ట్ ద్వార ఈ సహాయం చేసినట్లు చెప్పారు. గతంలో సైతం తమ ట్రస్ట్ ద్వార పేద విద్యార్థులకు రోగులకు ఆదుకోవడం జరిగిందని ఇక ముందు భవిష్యత్తులో కూడా పేద వర్గాలకు సైతం తమవంతు చేయూతనిస్తామని డాక్టర్ శ్రీనివాస్ వ్యాఖ్యానించారు.

## కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్య

**అక్కన్నపేట, డిసెంబరు 28, ప్రభాతవార్త :** కుటుంబ కలహాలతో మహిళ మృతి చెందిన సంఘటన అక్కన్నపేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే అక్కన్నపేట మండల కేంద్రానికి చెందిన ఇట్టబోయిన రేణుక (23) ఈనెల 21వ తేదీన పుగుగుల మందు తాగగా గమణించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ఎమ్‌జిఎమ్ ఆసుపత్రికి తరలించారు. అప్పటినుండి చికిత్స పొందుతూ గురువారం మృతి చెందగా తన కూతరు ఆత్మహత్యకు కారణం తన భర్త రాజశేఖర్‌తో పాటు వారి తల్లితండ్రులేనని మృతురాలి తల్లి సుంకరి వీరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అక్కన్నపేట ఎస్ఐ తాండ్ర వివేక్ తెలిపారు. మృతురాలికి ఒక కుమారుడితో పాటు ఒక కూతురు ఉన్నారు.

## విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి

**సిద్దిపేట అర్బన్, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** మండల పరిధిలోని నాంచార్‌పల్లి గ్రామానికి చెందిన బోనాల కిషన్ అనే రైతుకు చెందిన పాడి గేదె విద్యుత్ షాక్‌తో మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. రైతు పొలంలో నీరు తాగడానికి వెళ్లిన పాడి గేదె పక్కనే ఉన్న విద్యుత్ స్థంబానికి ప్రమాదవశాత్తు తాకడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎంపిటిసి బోనాల రంగం తెలిపారు. మృతి చెందిన పాడి గేదె విలువ రూ.80 వేలు ఉంటుందని ప్రభుత్వం బాధిత రైతును అదుకోవాలన్నారు.



మక్తకాస్యారంలో గ్రామ సభలో దరఖాస్తులు అందచేస్తున్న ప్రజలు

## ప్రజా పాలన గ్రామసభలో దరఖాస్తులు స్వీకరణ

**మునిపల్లి, డిసెంబరు 28, ప్రభాతవార్త:** ప్రజా పాలన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తులు స్వీకరణకు అధికారులు గురువారం శ్రీకారం చుట్టారు. మండలపరిధిలోని మక్తక్యాసారం గ్రామపంచాయతీలో నిర్వహించిన గ్రామ సభలో ఎంపిడిఓ హరినందన్‌రావు, ఎంపిఓ అంజలీదేవి, విద్యాధికారి దశరథ్, డాక్టర్ సంధ్యారాణి, వ్యవసాయ అధికారి శివకుమార్, ఐసిడిఎస్ బాధ్యులు నాగమణి, గ్రామ సర్పంచ్ మల్లేశం, పంచాయితీ కార్యదర్శి బాల మురళీమోహన్, విద్యుత్ శాఖ అధికారి సంతోష్, కమ్యూనిటీ కో-ఆర్డినేటర్ సుధాకర్, ప్రత్యేక అధికారి నాగమణి, ఆశవర్కర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు. గ్రామ సభ నిర్వాహణకు ముందు ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించి ప్రజల నుంచి అధికారులు ధరఖాస్తులను స్వీకరించారు.

**జూల్కల్‌లో...**



జూల్కల్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు

**కంది, డిసెంబరు 28, ప్రభాతవార్త:** మండలంలోని జూల్కల్ గ్రామంలో గురువారం ప్రజాపాలనలో భాగంగా ప్రజల నుంచి అధికారులు ధరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కవిత మదు సూదన్‌రెడ్డ, ఉప సర్పంచ్ కిష్టయ్య, ఎంపిటిసి సభ్యులు హైదర్, అధికారులు, నాయకులు జుబైర్, ఎంపిఓ మహేందర్‌రెడ్డి, ఉద్యానవ శాఖ అధికారి శైలజ, డాక్టర్ మౌనిక, విద్యుత్ ఏఈ ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

**నిజాంపేట మండలంలో...**



మాట్లాడుతున్న ఎంపీడీవో జగదీశ్వర్

**నిజాంపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** గురువారం ప్రజాపాలన అభయహస్తంలో భాగంగా నిజాంపేట మండలం చల్మెడ గ్రామంలో మొదలైంది. ఎంపీడీవో జగదీశ్వరచారి ఆధ్వర్యంలో సర్పంచ్ చెప్పెట నరసింహా రెడ్డి అద్యక్షతన గ్రామసభ నిర్వహించి దరఖాస్తులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజా శ్రేయస్సుకై ఈ పథకాన్ని ప్రారంభించారని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస రెడ్డి, ఎంపీటీసీ నంద్యాల బాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ తమ్మల రమేష్, వార్డు సభ్యులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

**ఝరాసంగంలో...**



ఝరాసంగంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

**ఝరాసంగం, డిసెంబరు 28, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో గురువారం ప్రజాపాలన గ్రామసభను నిర్వహించి ప్రజల నుంచి అధికారులు ధరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి బిక్షపతి, తహసీల్దార్ సంజీవరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ధరఖాస్తులను ఈ నెల 6వ తేదీ వరకు గ్రామ పంచాయతీలలో అందచేయవచ్చన్నారు. కార్యక్రమంలో ఎంపిపి దేవదాస్, పిహెచ్‌సి డాక్టర్ రమ్య, విద్యుత్ ఏఈ సరళ, పశువైద్యాధికారి సునీల్ దత్, గ్రామ సర్పంచ్ బొగ్గుల జగదీశ్వర్, ఉప సర్పంచ్ లక్ష్మమ్మ రాజేందర్ సింగ్ ల్యాకత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రోహిత్‌కు ఘనస్వాగతం

**రామాయంపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత మొదటిసారిగా రామాయంపేట పట్టణానికి విచ్చేసిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌కు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అంతకుముందు ఉదయం మెదక్ క్రాస్ రోడ్డు వద్ద కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చౌదరి సుప్రభాతరావు, వై. రమేష్‌రెడ్డి నాయకత్వంలో ఆవిర్భావ వేడుకలు జరుపుకున్నారు. ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు రామాయంపేటకు చేరుకోగానే ఒక్కసారిగా ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయన వద్దకు వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు కాన్వాయ్ ఊరేగింపుగా బయలుదేరి స్థానిక మండల పరిషత్ కార్యాలయం చేరుకుంది. అక్కడ జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం ఆయన కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొదటిసారి రామాయంపేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే రోహిత్‌రావును సర్పంచులు, ఎంపిటీసీలు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు సన్మానించారు. మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బండారి మహేందర్‌రెడ్డి, ఎంపీపీ బిక్షపతి, ఎక్సైజ్ సీఐ జయసుధ, ఎంపీడివో ఉమాదేవి, ఎంపిటీసీల ఫోరం అధ్యక్షుడు నాగులుగౌడ్‌తో పాటు పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చౌదరి సుప్రభాతరావు, రామాయంపేట మాజీ సర్పంచ్ పల్లె రాంచందర్‌గౌడ్, వెంకుగారి శ్రీధర్‌రెడ్డి, ఎనిశెట్టి అశోక్, ఎనిశెట్టి సంతోష్, సుంకోజు దామోదర్ చారి, అల్లాడి వెంకటి, చింతల స్వామి, దోమకొండ యాదగిరి, దాకి స్వామి, శ్రీకాంత్‌సాగర్, బైరం కుమార్, శివ, కోనాపూర్ సాగర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.



కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్నమైనంపల్లి రోహిత్‌రావు

# ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం : ఎమ్మెల్యే

**పాపన్నపేట, డిసెంబరు 28, ప్రభాతవార్త:**

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ చేసిన హామీల్లో భాగంగా ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎల్లాపూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలో ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యపాలన కొనసాగుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఫలాలు అందేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ సందర్భంగా కళ్యాణలక్ష్మీ చెక్కులను ఏడుగురు లబ్దిదారులకు ఎమ్మెల్యే కలెక్టర్ రాజర్షిషాతో కలిసి లబ్దిదారులకు అందచేశారు.

**వారం రోజుల పాటు దరఖాస్తులు స్వీకరిస్తాం**
**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ 8 రోజుల పాటు కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. జనవరి 6వ తేదీవరకు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తయ్యాక పరిశీలించి ప్రతి ఒక్క లబ్దిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు ధరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో ఎంపిపి చందన ప్రశాంత్‌రెడ్డి, సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి సతీష్‌కుమార్, తహసీల్దార్ లక్ష్మణ్‌బాబు, కొత్తపల్లి సొసైటీ చైర్మన్ రమేష్ గుప్తా, మండల పార్టీ అధ్యక్షులు గోవింద్‌నాయక్, మండల కో-ఆప్షన్ సభ్యులు గౌస్‌పాషా, పాపన్నపేట ఎంపిటిసి సభ్యులు ఆకుల శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి శెట్టి శ్రీకాంతప్ప, ఉప సరపంచ్ ఆజయ్, నాయకులు శ్రీధర్, నర్సింలు, ఇంద్రసేన రెడ్డి, శ్రీనివాస్, మల్లప్ప, వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు

# అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

**పెద్దశంకరంపేట, డిసెంబర్ 28 ప్రభాతవార్త:**

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. గురువారం బద్దారంగ్రామంలో నిర్వహించిన ప్రజా పాలనలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు అమలు చేసేందుకే ప్రజాపాలన కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఆయన వివరించారు. అర్హులైనవారు ఆరు గ్యారెంటీలకు సంబంధించిన దరఖాస్తులను పూర్తిచేసి అధికారులకు సమర్పించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో చెప్పిన విధంగా ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. పెద్దశంకరంపేట మండలంలో ఎక్కడెక్కడ ప్రభుత్వభూములు ఉన్నాయో గుర్తించాలని తహశీల్దార్ గ్రేసీబాయికి సూచించారు. ఎవరైనా ప్రభుత్వ భూములను అక్రమించుకుంటే అధికారులు వెంటనే వారికి నోటీసులు అందజేయాలన్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకే గ్రామాల్లో అర్హులైన వారందరి నుండి దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డీఎఫ్‌వో రవిప్రసాద్, తహశీల్దార్ గ్రేసీబాయి, ఎంపీడీవో రఫిక్‌ఉన్నిసా, ఆర్ఐ శరణప్ప, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిని మధుసూదన్, సర్పంచులు నాగమణి విఠల్‌గౌడ్ సత్యనారాయణ, అంజిరెడ్డి, నాయకులు నారాగౌడ్, రాజేందర్‌గౌడ్, రాములు, సాయిలు, రవి పాల్గొన్నారు.

**ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం...**

పెద్దశంకరంపేటలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే సంజీవరెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మధుసూదన్, పట్టణ సర్పంచి సత్యనారాయణ, నాయకులు నారాగౌడ్, రాజేందర్‌గౌడ్, సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి




మంత్రి దామోదర్ రాజనర్సింహాను సన్మానిస్తున్న సర్పంచ్, ఉప సర్పంచ్‌లు

### మంత్రి సన్మానించిన ప్రజాప్రతినిధులు

**చౌటకూరు, డిసెంబరు 28, ప్రభాతవార్త:** మండలంలోని శివంపేట గ్రామంలో జరిగిన ప్రజా పాలన గ్రామ సభకు హాజరైన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహాను గ్రామ సర్పంచ్ రాజిరెడ్డి, ఉప సర్పంచ్ నత్తి దశరథ్‌లు ఘనంగా సన్మానించారు. తొలి సారిగా మంత్రి హోదాలో దామోదర్ రాజనర్సింహ గ్రామానికి చేరుకోవడంతో గ్రామస్థులు మంత్రిని ఘనంగా ఆహ్వానించారు.

### జాతీయ స్థాయి ఖో-ఖో పోటీలకు ఉదయ్‌చరణ్ ఎంపిక

**చౌటకూరు, డిసెంబరు 28, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అందుకుంటున్న విద్యార్థి సిహెచ్ ఉదయ్‌చరణ్ జాతీయ స్థాయి ఖో-ఖో పోటీలకు ఎంపికయినట్లు పీఈఇ కృష్ణ తెలిపారు. ఝూర్ఖాండ్ రాష్ట్రం రాజధాని రాంచీలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో విద్యార్థి ఉదయ్ చరణ్ పాల్గొంటాడన్నారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు మోహన్‌రెడ్డి తదితరులు అభినందించారు.



జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు



గర్భగుడి ద్వార నిర్మాణంలో పూజలు చేస్తున్న దృశ్యం

### మల్లిఖార్జున గర్భగుడి ఆలయానికి నూతన ద్వారా నిర్మాణం
**ప్రత్యేక పూజలు నిర్వహించిన నిర్వాహకులు**

**జోగిపేట, డిసెంబరు 28, ప్రభాతవార్త:** జోగిపేట మున్సిపాల్ పట్టణంలో మల్లన్న కాలనీలో కొలువు దీరిన శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయ పునర్ నిర్మాణంలో భాగంగా గురువారం ఉదయం మల్లిఖార్జున గర్భగుడి ఆలయానికి కుర్మ సంఘం సభ్యులు నూతన రాతి ద్వారా నిర్మాణం పనులు చేపట్టారు. అనంతరం రాతిద్వారా వద్ద ఆలయ పూజరులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. నూతన ద్వారా నిర్మాణం కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో కుర్మ సంఘం సభ్యులు, భక్తులు హాజరయ్యారు. నూతన ద్వారా నిర్మాణానికి హజరు అయిన భక్తులందరికి, తీర్థ ప్రసాదలు అందజేశారు. మల్లన్నస్వామి గర్భగుడికి సంబంధించిన జోగిపే పట్టణ గుమాస్తా సంఘం సహకారంతో ఈ నూతన రాతిద్వారా నిర్మాణం పనులు చేసదుతున్నారు. ఈపూజ కార్యక్రమంలో గుమాస్తా సంఘం అధ్యక్షులు డాకూరి శంకరయ్య, ప్రధానకార్యదర్శి మహేష్‌యాదవన, కోశాధికారి నర్సింలు, సభ్యులు, లక్ష్మన్, మల్లేశం, ఆనంద్, దుర్గయ్య, రాములు, లక్ష్మయ్య, కుర్మ సంఘ సభ్యులు శాంప్రసాద్, వెంకటేశం, గోపాల్, చందు, సదాశివ, బీర్లశంకర్, అనిల్, నాగరాజ్, కుమారస్వామి, మల్లేశం, జోగినాథ్, హరీష్‌లున్నారు.

### ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రుల సమావేశం

**వెల్దుర్తి, డిసెంబర్ 28 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని రాయారావు సరస్వతి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ నర్సింలు మాట్లాడుతూ తల్లిదండ్రులు వారి పిల్లల ప్రగతి, లోటుపాట్లను అడిగి తెలుసుకున్నారు. రానున్న వార్షిక పరీక్షల్లో మంచి మార్కులు సాధించడానికి తగిన సూచనలు, సలహాలు అందజేశారు

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కొల్చారం, డిసెంబర్ 28 ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలు ప్రతి గడప గడపకు అందేలా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పని చేస్తారని ఆ పార్టీ మండలఅధ్యక్షుడు నాగులగారి మల్లేశంగౌడ్ అన్నారు. గురువారం కొల్చారంలో 138వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నాగులగారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మెదక్-హైదరాబాద్ ప్రధానరహదారి పక్కన బస్టాండ్‌లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగులగారి మల్లేశంగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందన్నారు. ముందుగా చిన్నఘనపూర్, కిష్టాపూర్, రాంపూర్, పోతంశెట్టిపల్లి, పైతర, జలాల్‌పూర్, కొంగోడ్, అంసానిపల్లి, వరిగుంతం, రంగంపేట, మాందాపూర్, తుక్కాపూర్, కోనాపూర్, ఎనగండ్ల గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయా గ్రామ శాఖల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం వారందరూ కొల్చారం గ్రామానికి చేరుకొని అక్కడ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడినుండి నర్సాపూర్‌లో జరిగే కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ముత్యంగారి గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్‌రెడ్డి, కొల్చారం మాజీ సర్పంచి, గ్రామ అధ్యక్షులు ఆశన్నగారి శ్రీశైలం, వరిగుంతం సర్పంచి ఉమారాణి శ్రీకాంత్, నాయ కులు దేవన్నగారి శేఖర్, పోతిరెడ్డిపల్లి శేఖర్‌రెడ్డి, మైనారీ సెల్ మండల అధ్యక్షులు సయ్యద్ అక్రం, బీసీ సెల్ మండల అధ్యక్షులు బండి మల్లేశం, ప్రధానకార్యదర్శి అక్కంగారి రవీందర్‌గౌడ్, కిష్టాపూర్ గ్రామ అధ్యక్షులు పెద్ది శ్రీశైలం, నాయకులు బసన్నగారి నర్సాగౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్య క్షులు ఏసురాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**వెల్దుర్తిలో...**

**వెల్దుర్తి, డిసెంబర్ 28 ప్రభాతవార్త:**

వెల్దుర్తిలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ చౌరస్తావద్ద కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేశారు. కాంగ్రెస్‌పార్టీ బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటు పడుతుందని, రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రభుత్వం పేదలకు ఆరు గ్యారెంటీలతో ఎంతో మేలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, నాయకులు సుధాకర్‌రెడ్డి, మల్లేశం, రాములు, శేఖర్, కిష్టాపూర్, మల్లేశం, శంకరయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కొల్చారంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న మల్లేశంగౌడ్



వెల్దుర్తిలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం



గణపతి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

### న్యాల్‌కల్ నరసింహస్వామి ఆలయంలో విగ్రహాల ప్రతిష్టాపన

**న్యాల్‌కల్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ముంగి-న్యాల్‌కల్ రోడ్డులోని తహసీల్దార్ కార్యాలయం వెనుకాల గ్రామానికి చెందిన సతీష్‌కుమార్ కుల్‌కర్ణి వ్యవసాయ పొలంలో ఉన్న నర్సింహస్వామి ఆలయంలో గురువారం గణపతి, శివలింగము, బసవన్న విగ్రహాల ప్రతిష్టాపన పూజ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతిష్టాపన పూజాకార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యేను సతీష్‌కుల్‌కర్ణి మర్యాద పూర్వకంగా ఆహ్వానించి శాలువాతో ఘనంగా సత్కరించారు. పూజా కార్యక్రమాలకు హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలు (అన్నదానం) అందచేశారు. కార్యక్రమంలో ఎంపిపి ఉపాధ్యక్షులు గౌసొద్దిన్, మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఎల్‌చెల్ నర్సింహారెడ్డి, స్థానిక సర్పంచ్ మఠం శివశంకరయ్యస్వామి, నాయకులు బోడ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ సాహితి కళ సేవ ప్రతిభ పురస్కారాలు



జాతీయ సాహితికళ సేవ పురస్కారాలు అందుకుంటున్న ఉపాధ్యాయులు

**మునిపల్లి, డిసెంబరు 28, ప్రభాతవార్త:** ఇందిర ఆర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని త్యాగరాయ గనసభలో గురువారం జాతీయ సాహితి కళాసేవ ప్రతిభ పురస్కారాలు-2023 అందచేశారు. మండలంలోని మల్లారెడ్డిపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు కె ప్రవీణ్‌కుమార్ ఉత్తమ విద్యారత్న పురస్కారం అందుకున్నారు. సినీ, రాజకీయ ప్రముఖుల ఆధ్వర్యంలో సాగిన కార్యక్రమంలో ఉత్తమ పురస్కారం అందుకోవడం ఆనందంగా ఉందని ఉపాధ్యాయులు ప్రవీణ్‌కుమార్ ఆనందం వ్యక్తంచేశారు. మండల ఉపాధ్యాడికి ఉత్తమ పురస్కారం అందడం హర్షణీయమని ఎంఈఓ దశరత్ హర్షం వ్యక్తం చేశారు.

### గౌడ్‌గామ జనవాడలో పాల కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి



పాలకేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందచేస్తున్న గ్రామస్థులు

**నాగల్‌గిద్ద, డిసెంబరు 28, ప్రభాతవార్త:** మండలంలోని జన్‌వాడ గ్రామంలో పాల కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని గ్రామస్థులు నారాయణఖేడ్ పాల శీతలీకరణ కేంద్రం మేనేజర్ రాములుకు గురువారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ గ్రామం నుంచి నిత్యం 150 లీటర్లపాలను బయట అమ్ముకుంటున్నామని, గ్రామంలో ఉన్న పాల కేంద్రం నిర్వాహకులు తమ ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. పాలశీతలీకరణ కేంద్రం అధికారులు స్పందించి గ్రామంలో పాల కేంద్రాన్ని ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు, రైతులు గురునాథ్, శ్రీకాంత్, నర్సప్ప పాల్గొన్నారు.

### నిజాంపేటలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**నిజాంపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పంజా మహేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు స్థానిక నూతన బస్టాండ్ సమీపంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పంజా మహేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పార్టీ అని కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం ఎల్లవేళలా పనిచేస్తుందని, ప్రజా సంక్షేమం కోసం సీఎం రేవంత్‌రెడ్డి అభయహస్తం ప్రజా పాలన ప్రవేశపెట్టిందని అన్నారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షుడు నసీరుద్దీన్, జిట్టి మారుతి, మోహన్‌రెడ్డి, ఎంఎస్ఎస్‌వో మండల బాధ్యులు వెంకటేష్‌గౌడ్, అజయ్, భూమాగౌడ్, మహేష్, బాగాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన కాంగ్రెస్ నాయకులు

## ఆర్టీసి బస్సు ఢీకొని యువకుడి దుర్మరణం

**ఝరాసంగం, డిసెంబరు 28, ప్రభాతవార్త:** వెనక నుంచి వేగంగా వచ్చిన ఆర్టీసి బస్సు ఢీకొని ఓ యువకుడు మృతి చెందిన సంఘటన గురువారం మండల పరిధిలోని తుమ్మన్‌పల్లి గ్రామ శివారులో జరిగింది. జహీరాబాద్ రూరల్ సిఐ నోములు వెంకటేశ్, ఝరాసంఘం ఎస్ఐ రాజేందర్‌రెడ్డి కథనం ప్రకారం... తుమ్మన్‌పల్లి గ్రామానికి చెందిన శేరి ఖమర్(28) ఉదయం 7.15 గంటల ప్రాంతంలో పశువుల పేడను గ్రామ శివారులో పెంటలో వేసి ఇంటికి తిరిగి వస్తుండగా వెనక నుంచి వస్తున్న ఆర్టీసి బస్సు(ఎపి 03 జడ్ 5030) ఢీకొంది. ఈ ప్రమాదంలో శేరి ఖమర్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య శేరి నేహ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ, ఎస్ఐలు వివరించారు.

## యువకుడు అదృశ్యం

**నిజాంపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో యువకుడు అదృశ్యమైన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు కథనం ప్రకారం చల్మెడ గ్రామానికి చెందిన తుమ్మల రాకేష్ (23) బుధవారం రోజు మధ్యాహ్నం ఇంటినుండి వెళ్లి మళ్లీ తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గురువారం రోజున నిజాంపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అదృశ్యమైన వ్యక్తి పీజీ పూర్తి చేశాడని తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో ఉరేసుకుని వృద్ధుడు ఆత్మహత్య

**నిజాంపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** ఆర్థిక ఇబ్బందులు తాళలేక అప్పులు అధికమై ఉరివేసుకుని వృద్ధుడు మృతి చెందిన సంఘటన నిజాంపేట మండలంలోని తిప్పనగుల్ల గ్రామంలో బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. ఈమేరకు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తిప్పనగుల్ల గ్రామానికి చెందిన బెల్లలం మల్లయ్య (53) గత ఐదు సంవత్సరాలుగా భూమి విషయం తన పాలి వారితో కోర్టులో తగాదా నడుస్తుండడంతో మరియు గత వర్షాకాలంలో వరి పంట సాగు చేయగా ఆశించిన పంట దిగుబడి రాక అప్పులు అధికమవడంతో ప్రతిరోజు చింతిస్తూ తేదీ 28 బుధవారం మధ్యరాత్రి 12.30 ప్రాంతంలో జీవితంపై విరక్తిచెంది ఊరి బయట గల చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య బెల్లం బీరవ్వ ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.